Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శనివారం 25-07-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక :37 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## ఇందిరమ్మ ఇళ్లకు రేవంత్ గ్రీన్ సిగ్నల్

జనావాసాల్లోనే నిర్మాణం

నిరుపయోగ స్థలాల గుర్తింపు

ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ

మొదటి విడత 7,680 ఫ్లాట్లు

17 నియోజకవర్గాల్లో నిర్మాణం


2 లో

**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వివిధ శాఖలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను గుర్తించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో గుర్తించిన స్థలాల వివరాలను అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

## ‘బీఆర్ఎస్‌ను వీడేది లేదు’

పార్టీ మార్పుపై మల్లారెడ్డి క్లారిటీ

ఫేక్ ప్రచారాన్ని ఖండించిన మల్లారెడ్డి

కేటీఆర్‌పైనే మల్లారెడ్డి విశ్వాసం

పార్టీ మార్పు ప్రచారానికి చెక్

మీడియా ముందే స్పష్టీకరణ

2 లో

## బిల్లుపై రాజ్యసభలో రచ్చ



2 లో

రాజ్యసభలో వందేమాతరం బిల్లు

సభలో రగడ.. వాయిదా నిర్ణయం

వందేమాతరం గౌరవానికి కొత్త చట్టం

బిల్లుపై సోమవారం పూర్తి చర్చ

ప్రభుత్వం-విపక్షాల మధ్య ఢీ

వందేమాతరం బిల్లుపై రాజకీయ వేడి

## పేపర్ లీక్‌లపై రాజకీయ రగడ

బీఆర్ఎస్ హయాంపై ప్రశ్నల వర్షం

నగరంలో కలకలం రేపిన ఫ్లెక్సీలు



2 లో

## బియ్యం ధరలపై ఏపీ సర్కార్ దెబ్బ


2 లో

ఆగస్టు 1 నుంచి విక్రయాలు

ప్రభుత్వ కేంద్రాల్లో తక్కువ ధరలు

సామాన్యులకు అందుబాటు ధరలు

రూ.50కే పచ్చి బియ్యం

రైస్ మిల్లర్ల పూర్తి సహకారం

## విలీనానికి కౌంట్‌డౌన్

## ఆర్టీసీలో కొత్త అధ్యాయం




- విలీనంపై ప్రభుత్వం కసరత్తు
- డిసెంబర్ 9న కీలక ప్రకటన?
- ఆగస్టులో కార్మిక సంఘం ఎన్నికలు
- ఆర్టీసీ ఉద్యోగులకు డబుల్ గుడ్ న్యూస్
- చిరకాల కోరిక నెరవేరే దిశగా అడుగులు
- విలీన విధివిధానాలకు రంగం సిద్ధం
- పొన్నం హామీతో ఎన్నికల వేడి
- గుర్తింపు సంఘం ఎన్నికలపై ఫోకస్
- ప్రభుత్వంలో విలీనానికి గ్రీన్ సిగ్నల్?

**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల చిరకాల కోరిక నెరవేరబోతోంది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు సంబంధించి కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఓ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.. కార్మిక సంఘం ఎన్నికలు ఆగస్టు మూడో వారంలో నిర్వహించే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు. అన్ని కుదిరితే డిసెంబరు 9న ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని సమాచారం. ఈలోపు విలీన ప్రక్రియకు సంబంధించిన కసరత్తు జరిగే అవకాశం ఉందంటున్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ సిబ్బంది సమ్మె సందర్భంగా ఉద్యోగులు ప్రతిపాదించిన డిమాండ్లలో చాలావరకు నెరవేర్చింది. ఇక విలీన ప్రక్రియ మాత్రమే మిగిలి ఉంది.. అలాగే గుర్తింపు కార్మిక సంఘానికి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అందుకే ముందు గుర్తింపు కార్మిక సంఘం కోసం ఎన్నికలు జరిపి.. అనంతరం ప్రభుత్వంలో విలీనం చేపడతామని ప్రభుత్వం తెలిపింది.

మిగతాది 2 లో..

## రెండు డిమాండ్లకు ఓకే

నేడు మరో విడత

ధర్మేంద్రపై పట్టు

రాజీనామా డిమాండ్ కొనసాగింపు

విద్యార్థుల మూడు డిమాండ్లు

నడ్డా కీలక ప్రకటన


2 లో

**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** కేంద్రం - సీజేపీ మధ్య రెండో విడత చర్చల్లో సీజేపీ ప్రతినిధులు కేంద్రం ముందు మూడు కీలక డిమాండ్లను ఉంచారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కు సీజేపీ పట్టుపడుతోంది. నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు కేంద్రం రూ.కోటి పరిహారం ఇవ్వాలని, ఆందోళన చేస్తున్న విద్యార్థులపై ఎలాంటి ఎఫ్ఐఆర్ లు నమోదు చేయవద్దని సీజేపీ డిమాండ్ చేసింది.

సీజేపీ డిమాండ్లలో కేంద్రం రెండు డిమాండ్లు నెరవేర్చేందుకు సానుకూలంగా స్పందించింది. ధర్మేంద్రప్రధాన్ రాజీనామా మినహా మిగతా రెండు డిమాండ్లను నెరవేర్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## నీట్ భద్రతపై సుప్రీం ఆరా

కేంద్రానికి నోటీసులు

ఎన్టీఏ అఫిడవిట్ ఆదేశం

సంస్కరణలపై నివేదిక

పరీక్ష భద్రతపై ప్రశ్నలు

డిజిటల్ వ్యవస్థ ప్రతిపాదనలు

సోమవారానికి విచారణ వాయిదా


2 లో

**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** నీట్ పేపర్ లీక్ వ్యవహారం తర్వాత పరీక్షల నిర్వహణలో చేపట్టిన సంస్కరణలు, సాధించిన పురోగతిపై సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లను సుప్రీంకోర్టు ఆదేశించింది. కేవలం తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా, పరీక్షా వ్యవస్థలో శాశ్వత ప్రాతిపదికన సంస్థాగత మార్పులు తీసుకొచ్చేందుకు చేపట్టిన చర్యలను అఫిడవిట్‌లో స్పష్టంగా వివరించాలని జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేల ద్విసభ్య ధర్మాసనం ఆదేశించింది.

## ‘గ్రూప్ రాజకీయాలు వద్దు’

పవన్ కోసమే పనిచేద్దాం

ప్రజల్లోనే ఉండాలి

పార్టీ బలోపేతమే లక్ష్యం

సమిష్టిగా ముందుకు సాగాలి

కూటమితో సమన్వయం అవసరం

తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి


2 లో

**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** స్థానిక ఎన్నికల్లో విజయాన్ని సాధించాలంటే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## మోడీ ప్రభుత్వంపై సోనియా ఫైర్

విద్యార్థులకు అండగా సోనియా

నీట్ వివాదంపై కేంద్రానికి చురకలు

విద్యార్థులపై వేధింపులంటూ విమర్శలు

విద్యా విధానంపై కాంగ్రెస్ విమర్శలు

ప్రభుత్వ తీరును తప్పుబట్టిన సోనియా

యువతకు న్యాయం చేయాలన్న సోనియా

## తెలంగాణకు భారీ వర్షాల హెచ్చరిక

జులై 26 నుంచి వర్షాల జోరు

బ్రేక్ మాన్సూన్‌కు ఎండ్ కార్డ్

తెలంగాణకు భారీ వర్షాల హెచ్చరిక

పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు

ఉత్తర తెలంగాణలో భారీ వానలు

2 లో

రాష్ట్రవ్యాప్తంగా వర్షాల పునరాగమనం

# నీట్ భద్రతపై సుప్రీం ఆరా

మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా ప్రతిపాదిత గవర్నింగ్ బోర్డు, నిపుణుల కమిటీలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, భద్రత, పారదర్శకత, పరిశోధన–అభివృద్ధి, మానవ వనరులు సహా 10 ప్రధాన విభాగాల్లో ఉన్నత స్థాయి కమిటీ చేసిన సిఫార్సుల అమలు వివరాలను కోర్టు కోరింది. పరీక్షల భద్రత, పర్యవేక్షణ, నిఘా కోసం కొత్తగా నియమించిన అదనపు డైరెక్టర్ జనరల్స్ పాత్ర, వారి పనితీరు పురోగతిపై నివేదిక ఇవ్వాలని సూచించింది. పరీక్షకు ముందు, పరీక్ష సమయంలో, పరీక్ష తర్వాత ఇలా ప్రతీ దశలోనూ చేపట్టిన సంస్కరణలపై సమగ్ర స్టేటస్ రిపోర్ట్‌ను ధర్మాసనం డిమాండ్ చేసింది.

రవాణా, సీబీటీ విధానం..

ప్రశ్నాపత్రాల ప్రింటింగ్, రవాణా, బహుళ సెషన్ల పరీక్షలు, కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు మారే ప్రతిపాదనలతో పాటు డేటా భద్రతా చర్యలను కోర్టు కోరింది. ప్రశ్నాపత్రాల సురక్షిత రవాణాకు భారత వైమానిక దళాన్ని ఉపయోగించడం కేవలం తాత్కాలిక చర్యేనని, ఇది శాశ్వత పరిష్కారం కాదని జస్టిస్ నరసింహ వ్యాఖ్యానించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల తనిఖీ కోసం 'డిజియాత్ర' వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించే ప్రతిపాదనలపై సమాధానం ఇవ్వాలని కోరింది.

అయితే, గత అఫిడవిట్‌లో ఈ విషయాలు సరిగ్గా లేవని కోర్టు వ్యాఖ్యానించగా, కొత్తగా సమగ్ర అఫిడవిట్ దాఖలు చేస్తామని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హామీ ఇచ్చారు. 'మేం దీనిని ఏడాది పొడవునా నిశితంగా పర్యవేక్షిస్తాం.. సంస్థాగత మార్పులు వచ్చేలా చూస్తాం' అని స్పష్టం చేస్తూ సుప్రీంకోర్టు కేసు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

# రెండు డిమాండ్లకు ఓకే..నేడు మరో విడత

మొదటి పేజీ తరువాయి

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిర్ణయం చెప్పేందుకు మరింత సమయం కావాలని కేంద్రం .. సీజేపీ ప్రతినిధులకు తెలిపింది.

రేపు మరో విడత చర్చలు

సీజేపీతో చర్చలు ముగిసిన అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. సీజేపీ – కేంద్రం మధ్య నేడు మరో విడత చర్చలు జరుగుతాయని తెలిపారు. కొన్ని డిమాండ్లపై చర్చించి నిర్ణయం తీసుకునేందుకు రేపటిదాకా సమయం తీసుకున్నామని వెల్లడించారు. విద్యార్థులు మూడు డిమాండ్లను తమ ముందు ఉంచారని, వాటిపై కీలకంగా చర్చించాల్సి ఉందని తెలిపారు.

ధర్మేంద్రప్రధాన్ రాజీనామా చేసి తీరాల్సిందే..

మరోవైపు సీజేపీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై వెనక్కి తగ్గేదే లేదని కేంద్రానికి స్పష్టంగా చెప్పామన్నారు. తమ డిమాండ్లపై శనివారం మధ్యాహ్నం లోగా చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకూ ఉద్యమం ఆగదన్నారు. ఆయన రాజీనామా చేయకుంటే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించే బాధ్యత ప్రధాని నరేంద్రమోదీదే అని సీజేపీ వ్యవస్థాపక అధ్యక్షుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. ఆయనతో రాజీనామా చేయించలేని పక్షంలో.. మోదీనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తామని కుండబద్దలు కొట్టారు.

# పేపర్ లీక్‌లపై రాజకీయ రగడ




**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** నీట్ పరీక్షల అక్రమాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన వివిధ ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల రద్దు ఘటనలను గుర్తుచేస్తూ కేటీఆర్‌కు వ్యతిరేకంగా నిలదీస్తున్నట్లుగా వెలిసిన ఫ్లెక్సీలు కలకలం సృష్టిస్తున్నాయి. అయితే ఆ పోస్టర్లలో 'మీ ప్రభుత్వంలో జరిగిందేంటి కేటీఆర్?' అని హెడ్డింగ్ రాసి ఉంది. అదేవిధంగా సంవత్సరాల వారీగా పేపర్ల లీక్‌ను ఆ ఫ్లెక్సీలో క్లియర్‌గా ప్రస్తావించారు. జూలై 2016: ఎంసెట్–2 (మెడికల్) పేపర్ లీక్, 2018: వాట్సాప్‌లో పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ, మార్చి 2023: తీవ్ర సంచలనం సృష్టించిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్, 3 ఏప్రిల్, 2023: వికారాబాద్ జిల్లా తాండూరులో పదో తరగతి తెలుగు పేపర్ లీక్, 4 ఏప్రిల్, 2023: హన్మకొండ జిల్లా కమలాపూర్‌లో పదో తరగతి హిందీ పేపర్ లీక్, ఏప్రిల్ 2023: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో రవాణాలో ఉండగా 30 పదో తరగతి సమాధాన పత్రాల బండిల్ మాయం లాంటి అంశాలను ప్రస్తావించారు.

కేటీఆర్‌కు సూటీ ప్రశ్న..

అయితే, కేటీఆర్ ఫొటోతో ఏర్పాటు చేసిన పోస్టర్ అడుగున ('ఔనారూ ఐ×ఐ~హాఖ= +హాయి ఖా~హాదీూఖు ×ు ఖు=?') రాష్ట్రంలో జరిగిన పేపర్ లీకేజీలపై మీ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది కేటీఆర్? అని రాసి రాసి సూటిగా ప్రశ్నిస్తున్నట్లుగా ఉంది. ప్రస్తుతం నగరం నడిబొడ్డున వెలిసిన ఫట?ెక్సీ ఉన్న ప్లకార్డుతో కేటీఆర్‌ను నేరుగా ప్రశ్నించారు. ప్రస్తుతం నగరం నడిబొడ్డున వెలిసిన ఫ్లెక్సీలు రాష్ట్రంలో పొలిటికల్ హీట్‌ను పెంచేస్తున్నాయి.

# బియ్యం ధరలపై ఏపీ సర్కార్ దెబ్బ



**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** రాష్ట్రంలో బియ్యం ధరలను నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక రైతు బజార్లు, ప్రభుత్వ విక్రయ కేంద్రాల ద్వారా నిర్ణీత ధరలకు బియ్యం విక్రయించనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. రాష్ట్రంలో పెరుగుతున్న బియ్యం ధరలను అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఆగస్టు 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక రైతు బజార్లు, ప్రభుత్వ విక్రయ కేంద్రాల్లో బీపీటీ, కేఎన్ఎం ( స్టీమ్ రైస్‌ను కిలో రూ.52కు, పచ్చి బియ్యాన్ని (రా రైస్) కిలో రూ.50కు విక్రయించనున్నారు.

ఈ చర్యతో మార్కెట్లో బియ్యం ధరలు నియంత్రణలోకి రావడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన బియ్యం సరసమైన ధరలకు అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ నిర్ణయానికి పూర్తి సహకారం అందిస్తామని, నిర్ణయించిన ధరలకే బియ్యం సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రికి హామీ ఇచ్చారు. సమావేశం ముగిసిన తర్వాత మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సామాన్య ప్రజలపై ధరల భారం పడకుండా చూడడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, బియ్యం ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రభుత్వం, రైస్ మిల్లర్లు సమన్వయంతో పనిచేస్తే మార్కెట్లో ధరలు స్థిరపడటంతో పాటు ప్రజలకు అందుబాటు ధరల్లో బియ్యం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'బీఆర్ఎస్‌ను వీడేది లేదు'



**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** పొలిటికల్ సర్కిల్స్‌లో పార్టీ మార్పుపై జరుగుతున్న ఊహాగానాలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ఎండ్‌కార్డ్ వేశారు. శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో అందరినీ నవ్విస్తూ ఆయన ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను ఏ పార్టీలోకీ వెళ్లడం లేదని స్పష్టం చేశారు.

తాను బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నానంటూ వస్తున్న వార్తలన్నీ కేవలం నిరాధారమైన ఫేక్ న్యూస్ అని మల్లారెడ్డి కొట్టిపారేశారు. తాను పార్టీ మారుతున్నాననే ప్రచారాన్ని నమ్మి ఓ అభిమాని తన సొంత రక్తంతో లేఖ రాయడం తాను తీవ్ర ఆవేదనకు లోనయ్యానని పేర్కొన్నారు. త్వరలోనే లేఖ రాసిన వ్యక్తిని స్వయంగా కలిసి మాట్లాడతానని హామీ ఇచ్చారు. అనంతరం కేటీఆర్‌కు ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేటీఆర్ 125 ఏళ్లు బతకాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆరే ముఖ్యమంత్రి కాబోతున్నారని, ఆయన్ను సీఎం పీఠంపై చూడటమే తన లక్ష్యమని మల్లారెడ్డి కామెంట్ చేశారు.

# తెలంగాణకు భారీ వర్షాల హెచ్చరిక




**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్‌నీనో ప్రభావంతో గత కొన్ని రోజులుగా 'బ్రేక్ మాన్సూన్' పరిస్థితి కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా వాతావరణ నిపుణుడు తెలంగాణ వెదర్‌మ్యాన్ ప్రకారం ఈ పరిస్థితి ముగియనుంది. తాజా అంచనా ప్రకారం రాష్ట్రంలో వర్షాలు మళ్లీ ప్రారంభం కానున్నాయని వెదర్ మ్యాన్ అలర్ట్ జారీ చేశారు. శనివారంతో ఈ పొడి వాతావరణం ముగిసి, జులై 26 (ఆదివారం) నుంచి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అంచనా వేశారు. ఈ తాజా అలర్ట్ ప్రకారం.. ఉత్తర, తూర్పు, పశ్చిమ, మధ్య తెలంగాణ జిల్లాల్లో విస్తారంగా మోస్తరు వర్షాలు కురుస్తాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

# 'గ్రూప్ రాజకీయాలు వద్దు'



**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** స్థానిక ఎన్నికల్లో విజయాన్ని సాధించాలంటే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మనమంతా పవన్ కల్యాణ్ కోసమే పనిచేస్తున్నాం.. గ్రూప్ రాజకీయాలు వద్దు అని స్పష్టం చేశారు..

గత కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అనుకూల పరిస్థితులు లేకపోయినా జనసేన పార్టీ బలంగా నిలబడిందని ఆయన గుర్తు చేశారు. విజయవాడలో 39 డివిజన్లలో పోటీ చేసి సుమారు 50 వేల ఓట్లు సాధించడం పార్టీ బలానికి నిదర్శనమన్నారు. ఆ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల త్యాగాలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని చెప్పారు మనోహర్.. రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ముందుగానే వ్యూహాత్మకంగా పనిచేయాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ కంటే వ్యక్తిగత నమ్మకం, ప్రజలతో అనుబంధానికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులకే ప్రజలు మద్దతు ఇస్తారని అన్నారు.

కేవలం కార్లలో తిరగడం, భారీ బ్యానర్లు ఏర్పాటు చేయడం వల్ల ఓట్లు రావని, ప్రజా సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేసినప్పుడే ప్రజల విశ్వాసం పొందగలమని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. పార్టీ క్యాడర్‌ను కలుపుకొని సమిష్టిగా పనిచేయాలని సూచించారు. జనసేన నాయకులు, కార్యకర్తలందరూ పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ నాయకత్వాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. పార్టీ లోపల గ్రూప్ రాజకీయాలకు ఎలాంటి అవకాశం ఇవ్వొద్దని స్పష్టం చేశారు.

ప్రస్తుతం జనసేన కూటమిలో భాగంగా ఉందని, అన్ని పదవులను ఒకేసారి ఆశించడం సరికాదని పేర్కొన్నారు నాదెండ్ల మనోహర్.. కూటమిలోని ఇతర పార్టీలు చాలా కాలంగా రాజకీయాల్లో ఉన్నాయని, వారితో సమన్వయంతో పనిచేస్తూ జనసేనను క్రమంగా మరింత బలోపేతం చేయాలని సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో జనసేన పార్టీ, పవన్ కల్యాణ్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని కార్యకర్తలు సమర్థవంతంగా తిప్పికొట్టాలని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. ప్రజల్లో వాస్తవాలను తీసుకెళ్లి పార్టీపై విశ్వాసాన్ని మరింత పెంచేందుకు ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు మంత్రి నాదెండ్ల మనోహర్..

# మోడీ ప్రభుత్వంపై సోనియా ఫైర్




**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ అక్రమాలకు వ్యతిరేకంగా విద్యా సంస్కరణలు, ప్రభుత్వ జవాబుదారీతనం కోరుతూ ఆందోళన బాట పట్టిన విద్యార్థుల పట్ల కేంద్ర ప్రభుత్వం అత్యంత దారుణంగా ప్రవర్తిస్తోందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రముఖ ఆంగ్ల పత్రికకు రాసిన ప్రత్యేక వ్యాసంలో ఆమె కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అందులో "న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న దేశ యువత ధైర్యానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం పిరికిపంద చర్యలు, తీవ్రమైన క్రూరత్వం తో సమాధానమిస్తోంది.

విద్యార్థులను దేశ భవిష్యత్తును నిర్మించే వారసులుగా కాకుండా 'దేశ శత్రువులు'గా పరిగణిస్తూ వేధింపులకు గురిచేస్తోంది. మోడీ ప్రభుత్వం దేశ విద్యా రంగాన్ని తీవ్రంగా దిగజార్చడమే కాకుండా.. బాధ్యతారాహిత్యం, స్వయం మోహం, పరమ నిర్లక్ష్యంతో వ్యవహరించడాన్ని ఒక అలవాటుగా మార్చుకుంది. ఇలాంటి క్లిష్ట సమయంలో విద్యార్థులకు అండగా నిలబడి వారి భవిష్యత్తును కాపాడటం మనందరి నైతిక, రాజకీయ, రాజ్యాంగబద్ధమైన ప్రాథమిక బాధ్యత" అని సోనియా గాంధీ స్పష్టం చేశారు.

# బిల్లుపై రాజ్యసభలో రచ్చ




**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** పార్లమెంట్ వేదికగా మరో కీలక బిల్లుపై రగడ మొదలైంది. దేశభక్తి గేయమైన వందేమాతరం గౌరవాన్ని కాపాడేందుకు ఉద్దేశించిన వందేమాతరం బిల్లును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ శుక్రవారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రకారం వందేమాతరాన్ని అవమానించే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టం రూపకల్పన చేశారు. వందేమాతరం గేయాన్ని అవమానిస్తే జైలుశిక్ష విధించడంతో పాటు, ఇకపై ఈ గేయాన్ని ఎక్కడ ఆలపించినా పూర్తిగా మాత్రమే పాడాలనే కఠిన నిబంధనను కూడా బిల్లులో పొందుపరిచారు.

విపక్షాల నిరసన – సభ తీవ్ర వాయిదా

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. బిల్లులోని నిబంధనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ విపక్ష సభ్యులు సభలో నిరసనకు దిగారు. దీంతో విపక్షాల ఆందోళనతో సభా కార్యక్రమాలు స్తంభించిపోవడంతో, చైర్మన్ రాజ్యసభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. వందేమాతరం బిల్లుపై సోమవారం సభలో పూర్తిస్థాయి చర్చ జరగనుంది. ప్రభుత్వం దీనిని చట్టంగా మార్చాలని పట్టుదలతో ఉండగా, ప్రతిపక్షాలు మాత్రం తమ నిరసనను కొనసాగించే అవకాశం కనిపిస్తోంది.

# ఇందిరమ్మ ఇళ్లకు రేవంత్ గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి ఇప్పటికే గుర్తించిన నిరుపయోగ స్థలాలను తీసుకుని, వేరేచోట సంబంధిత శాఖలకు స్థలాన్ని కేటాయించాలని సీఎం ఆదేశించారు. జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అలా కాకుండా పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేలా చూడాలన్నారు. దీని వల్ల నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని తెలిపారు.

క్యూర్ ఏరియాలో పలు నియోజకవర్గాల పరిధిలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో నిర్మించనున్నారు. దీని నిర్మాణానికి దాదాపు 11 లక్షల రూపాయల ఖర్చవుతుండగా.. ప్రభుత్వం ఇందులో 5 లక్షల రూపాయల భారీ సబ్సిడీని అందిస్తోంది. మిగిలిన 6 లక్షల రూపాయలను లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. ల్యాండ్ కాస్ట్‌ను మాత్రం పూర్తిగా ప్రభుత్వమే భరిస్తోంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7 వేల 680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్ర నగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజ్‌గిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్ నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ప్రభుత్వం తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించనుంది. సంబంధిత నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, డీజీపీ సీవీ ఆనంద్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు ఎన్.శ్రీధర్, వి.శేషాద్రి, రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హౌజింగ్ స్పెషల్ సెక్రెటరీ వీపీ గౌతమ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


# విలీనానికి కౌంట్‌డౌన్..ఆర్టీసీలో కొత్త అధ్యాయం

మొదటి పేజీ తరువాయి



ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలకు రంగం సిద్ధం కావడంతో కార్మిక సంఘాలు రంగంలోకి దిగాయి. ఇప్పటికే డిపోల వారీగా ప్రచారం కూడా ముమ్మరం చేశాయి. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గెలిచిన సంఘాన్ని విలీనానికి సంబంధించిన విధివిధానాల రూపకల్పనలో భాగస్వామ్యం చేస్తామని ప్రకటించడంతో కార్మిక సంఘాలు ఎన్నికల్లో గెలుపు కోసం కష్టపడుతున్నాయి. డిసెంబరు 9న విలీన ప్రక్రియ తుది ప్రకటన చేసే అంశంపై ఆర్టీసీ యాజమాన్యానికి ప్రభుత్వం నుంచి ఇప్పటికే సంకేతాలు అందినట్లు సమాచారం. మొత్తం మీద తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల చిరకాల కోరిక అయిన ప్రభుత్వంలో విలీన ప్రక్రియ కల నెరవేరబోతోంది.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు.. ఏపీ-కర్ణాటకకు శుభవార్త



**న్యూస్ డెస్క్, 24 జూలై (ఇది కద నిజం):** ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన శుక్రవారం కేంద్ర మంత్రిమండలి (కేబినెట్) సమావేశమై పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. సమావేశం అనంతరం కేంద్ర సమాచార ప్రసార, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు.

ఏపీ – కర్నాటక మధ్య కొత్త రైల్వే లైన్లు..

తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న కర్నాటకకు ప్రయోజనం చేకూర్చేలా రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బళ్లారి – గుంతకల్లు మధ్య 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. రూ1,264 కోట్లతో చేపట్టే ఈ ప్రాజెక్ట్‌ను మూడేళ్ల వ్యవధిలో పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏపీ, కర్నాటక సరిహద్దుల్లోని దాదాపు 99 గ్రామాలకు మెరుగైన రైల్వే అనుసంధానం లభించనుంది. ఇందులో భాగంగా వేదవతి నదిపై భారీ రైల్వే వంతెన నిర్మాణానికి కూడా కేబినెట్ పచ్చజెండా ఊపింది.

రూ.3,030 కోట్లతో భవ్య రసాయన పథకం..

దేశంలో రసాయన పరిశ్రమల పురోగతికి ప్రత్యేక ప్రోత్సాహకాలను కేబినెట్ ప్రకటించింది. దేశంలో కెమికల్ రంగాన్ని బలోపేతం చేసేందుకు రూ.3,030 కోట్లతో 'భవ్య రసాయన పథకానికి' ఆమోదం లభించింది. ఈ పథకంలో భాగంగా ఏర్పాటు చేసే ఒక్కో కెమికల్ పార్కుకు రూ.1,000 కోట్ల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు వెల్లడించారు.

పేపర్ లీకైపై కఠిన చట్ట సవరణ బిల్లుకు గ్రీన్ సిగ్నల్..

దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారాన్ని అరికట్టేందుకు కేంద్రం తీవ్రంగా పరిగణించింది. పేపర్ లీక్ నిరోధక చట్ట సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సవరణల ప్రకారం, పోటీ పరీక్షల పేపర్ లీకేజీకి లేదా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడే నిందితులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటారు. లీకేజీలకు పాల్పడితే పదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు, రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే వెసులుబాటును ఈ కొత్త చట్టంలో కల్పించనున్నారు.

# వెంకట సాయి నగర్ కాలనీ బాక్స్ కల్వర్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




ఇది కద నిజం,హైదరాబాద్, రామంతపూర్: రామంతపూర్ భగాయత్ పరిధిలోని వెంకట సాయి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన బాక్స్ కల్వర్ట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన కమిటీ సభ్యులు, గౌరవ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, వెంకట సాయి నగర్ కాలనీ అభివృద్ధికి తను పూర్తి సహకారం అందిస్తానని వారు అన్నారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, కొన్ని వీధుల్లో డ్రైనేజీ లైన్ల పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడబోమని, అవసరమైన నిధులను మంజూరు చేయించి అన్ని అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, ఎండి జాంగీర్, నాయకులు, డాక్టర్ బి వి చారి ,కాలనీ అధ్యక్షుడు ఎ. విజయేందర్ రెడ్డి, సర్వ సత్తయ్య యాదవ్, రమేష్ గౌడ్, ఎం. రవికుమార్, సంజీవ్, శివశంకర్, ఆర్. గోవింద్, జి. అశోక్, సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, కే. నవీన్ కుమార్, భూపతి నరసింహ గౌడ్, విద్యాసాగర్, రామకృష్ణ, వి. శివకుమార్, ఎం. ఐలేష్ యాదవ్, బి. చలపతిరావు, బి. రాములు గౌడ్, ఎం. రమేష్ యాదవ్, , రమేష్ శెట్టి, హరీష్, వేణుగోపాల్ రెడ్డి, సోమేష్, రాములు ,స్వామి , నరేష్, తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ ప్రజల సమస్యలు పరిష్కరించే వరకుద నా పోరాటం ఆగదు

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల సందీప్ రెడ్డి



ఇది కద నిజం, రాజేంద్రనగర్ : రాజేంద్రనగర్ పరిధిలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల సందీప్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించి, క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ మహంకాళి దేవాలయం, ప్రేమావతిపేట నుండి ఎక్స్‌టెన్షన్ రోడ్ మార్గంలో గత ఒక సంవత్సరం నుంచి వీధి దీపాలు పనిచేయక పోవడంతో రాత్రివేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వెంటనే లైట్లను మరమ్మతు చేసి వెలుగులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే అదే మార్గంలో విపరీతంగా పెరిగిపోయిన చెట్ల కొమ్మలు, పొదలు, రహదారి పక్కన గడ్డిని తొలగించాలని కోరారు. ఇవి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయని, ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సందీప్ రెడ్డి వివరించిన సమస్యలపై డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజా సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ప్రజాసేవే తమ ప్రధాన బాధ్యతని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ చారి, శ్రీకాంత్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో 'ఫీజు బకాయి బీజేపీ లడాయి' పోస్టర్ ఆవిష్కరణ



ఇది కద నిజం:జగిత్యాల జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఇట్టేడి రాజు ఆధ్వర్యంలో "ఫీజు బకాయి బీజేపీ లడాయి" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యార్థులకు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్ సమస్యలు, ప్రభుత్వ కళాశాలల్లో నెలకొన్న వసతుల లేమి కారణంగా పేద విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఈ వేదికగా వారు తీవ్రంగా ఎత్తిచూపారు. పేద విద్యార్థుల తరఫున ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ చేపట్టిన ఈ లడాయి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, మహిళా మోర్చా అధ్యక్షురాలు దురిశెట్టి మమత, ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్, జగిత్యాల టౌన్ అధ్యక్షులు కొక్కు గంగాధర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా కార్యదర్శి సుదవేని మహేష్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జూంబర్తి దివాకర్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటూక సదాశివ్, బీజేపీ జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, బీజేవైఎం నాయకులు పూదరి పవన్, ధీటి వెంకటేష్, పందిరి నాగరాజు, వాకిటి తిరుపతి రెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ పిస్క రాఘవ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# అభ్యసన సామర్థ్యాల పెంపదలకు శిక్షణ


## మండల విద్యాశాఖ అధికారి అనిత దేవి.

వివిధ సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారిని అనిత దేవి అన్నారు.

మండల కేంద్రంలో మోడల్ స్కూల్లో మండల స్థాయి మూడు రోజుల ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది, తెలుగు, ఇంగ్లీష్ ,గణితం లలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిలో నైపుణ్యాలు ,సామర్థ్యాలను పెంపొందించి తరగతిలో తోటి విద్యార్థులతో సమానంగా ఉండేలా చూడడానికి ఈ శిక్షణ ఉపాధ్యాయులకు ఇవ్వడం జరుగుతుందని మండల రిసోర్స్ పర్సన్స్ పేర్కొన్నారు. మండల రిసోర్స్ పర్సన్స్ గా జి. వెంకన్న, జి మంగీలాల్, టి. శ్యాంబాబు, గుర్రం వెంకన్న గౌడ్,ఎన్.విశ్వనాథ్,ఎండి ఇస్రత్ బేగం, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది జానకి రాములు, దోమల సత్య శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు




# జగిత్యాల జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఇట్టేడి రాజు



ఇది కద నిజం:జగిత్యాల జిల్లా దీజేవీ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఇట్టేడి రాజు శుక్రవారం జిల్లా ఎస్పీ అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, యువత ఎదుర్కొంటున్న వివిధ అంశాలపై వారి మధ్య సౌహార్దపూర్వక చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ అధ్యక్షులు కొక్కు గంగాధర్, పార్లమెంటు కన్వీనర్ రాజు, దీజేవీ నాయకులు పూదరి పవన్, ధీటి వెంకటేష్, పందిరి నాగరాజు, వాకిటి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మహేష్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

ఇది కద నిజం :పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా జాఫర్‌పల్లి గ్రామ సర్పంచ్ మహేష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పరిగి పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి నివాసంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మండల సర్పంచులందరూ కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన




మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మహేష్ కుమార్ మాట్లాడుతూ పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటరాములు సహకారంతో, ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అనునిత్యం కృషి చేస్తానని తెలిపారు. ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయించడం, కాలనీల్లో రోడ్ల నిర్మాణాలు చేపట్టడం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. ఈ మండల కమిటీలో సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా వి. గోపాల్, ప్రధాన కార్యదర్శిగా బాలరాజ్, కార్యదర్శిగా హరిచందర్, కోశాధికారిగా లక్ష్మీబాయి, కార్యదర్శిగా శంకర్ బాధ్యతలు చేపట్టారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా కే. యాదమ్మ, మహమ్మద్ ఆయేషా బేగం, జీ. అలవేలు, కే. కమలాబాయి, సోమగారి, సీ. వెంకటమ్మ, జే. ఎగ్ భూషణ్ రెడ్డి, ఉప్పరి సోని, జీ. మంజుల, ధన్సింగ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరిగి మండల అధ్యక్షులు వెంకట్ రాములు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజపుల్లారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ నాగవర్ధన్, యూత్ కాంగ్రెస్ పరిగి పట్టణ అధ్యక్షులు గౌతం తదితరులు పాల్గొన్నారు.

# వంగలపల్లి-కరుణాపురం వద్ద ఆర్వోబీ నిర్మాణానికి రంగం సిద్ధం

## అధికారుల ఆధ్వర్యంలో జాయింట్ ఇన్స్పెక్షన్

ఇది కద నిజం: దక్షిణ మధ్య రైల్వే సంస్థ చేపట్టిన రైల్వే లైన్ విస్తరణ మరియు అభివృద్ధి పనుల్లో భాగంగా, ధర్మసాగర్ మండలం వంగలపల్లి-కరుణాపురం వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఖఖఊూ) పరిధిలోని హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నష్కల్ - పెండ్యాల స్టేషన్ల మధ్య (రాజ.54) ఈ వంతెన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఇందులో భాగంగా మాస్టర్ ప్లాన్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే, కుడా, రెవెన్యూ, ఆర్అండ్‌బీ మరియు నీటిపారుదల శాఖ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ సంయుక్త తనిఖీలో భాగంగా రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ అలైన్‌మెంట్ ఎలా వెళ్లనుంది, దీని ద్వారా ఏయే ప్రాంతాలు లేదా ఆస్తులు నష్టపోతున్నాయనే వివరాలను అధికారులు పరిశీలించి



క్షుణ్ణంగా నమోదు చేసుకున్నారు. ఈ భూ సేకరణ ప్రక్రియలో కొంత భాగం హన్మకొండ జిల్లా పరిధిలోకి రాగా, సింహభాగం జనగామ జిల్లా కిందకు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైల్వే లైన్ల వద్ద ప్రజల రాకపోకలను సులభతరం చేసేందుకు మరియు భద్రతను పెంపొందించేందుకు ఈ ప్రాజెక్ట్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ జాయింట్ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సమ్రాట్ రాయ్, రైల్వే రోడ్ సెక్టార్ ప్రాజెక్ట్ భూ సేకరణ నిపుణులు పి. దేవరాజు, హన్మకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) ఎన్. వెంకటేష్, ధర్మసాగర్ తహసీల్దార్ ఐ. భవ్ సింగ్ పాల్గొన్నారు. వీరితో పాటు కుడా ఏపీఓ ఆర్. శేషికళ, ఆర్అండ్‌బీ డిప్యూటీ ఈఈ పి. నాగరాజు, ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ టి. కనకారావు, కరుణాపురం సర్పంచ్ జి. ప్రవీణ్ ఇతర శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తనిఖీలను పర్యవేక్షించారు.

# నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్తంగా ఆగ్రహం.. విద్యార్థుల బంద్‌కు భారీ స్పందన

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారానికి కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, ఈ కుంభకోణంలో ప్రమేయం ఉన్న దోషులను కఠినంగా శిక్షించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ ఢిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని వారు తీవ్రంగా ఖండించారు. విద్యార్థులపై జరిగిన దమనకాండకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న నీట్ పరీక్షను జాతీయ స్థాయిలో రద్దు చేసి, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ప్రవేశ పరీక్షలు నిర్వహించే అధికారాన్ని ఆయా రాష్ట్రాలకు అప్పగించాలని కోరారు. విద్యా రంగంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని, రాష్ట్రాల హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు. ఈ డిమాండ్లకు మద్దతుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్టూడెంట్స్ వింగ్ ఆధ్వర్యం లో బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వచ్ఛందంగా యూనివర్సిటీ తరగతులను బహిష్కరించి పెద్ద ఎత్తున బంద్‌లో పాల్గొని తమ నిరసన గళాన్ని వినిపించారు. అలాగే కళాశాల విద్యార్థులు కూడా అధిక సంఖ్యలో బంద్‌లో పాల్గొని విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని, విద్యా వ్యవస్థలో పారదర్శకతను నెలకొల్పాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ఆందోళనలను గౌరవించి, వారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి:ఎమ్మెల్యే నాగరాజు

లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్యం. ప్రజల ప్రాథమిక హక్కులపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమే అని వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్.నాగరాజు అన్నారు.రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల అరెస్టులను, విద్యార్థులపై లాఠీ చార్జీలను,కేసులను ఎత్తివేయాలని వర్ధన్నపేట మండల కేంద్రం వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, టౌన్ అధ్యక్షుడు ఈగ దామోదర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులపై జరిగిన దాడి దేశంలోని ప్రతి పౌరుడిపై జరిగినట్లే. న్యాయం కోసం లక్షలాది యువకులు చేస్తున్న పోరాటాన్ని అణిచివేయలేము.విద్యా వ్యవస్థ ఎందుకు కుప్పకూలుతుంది? పేపర్లు ఎందుకు లీకవుతున్నాయి? ఎడ్యుకేషన్ కాస్ట్ ఎందుకు పెరుగుతుంది? దీనికి కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపడుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ప్రజాస్వామ్య దేశంలో తమ సమస్యలను శాంతియుతంగా వ్యక్తపరచుకునే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించింది. విద్యార్థుల సమస్యలను అణిచివేసే విధానాన్ని విడనాడి వారి డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలి. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ప్రధాన మంత్రి నివాసానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిర్వహించిన నిరసన ర్యాలీలో లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడే. దేశ యువతను వేధిస్తున్న పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు,పెరుగుతున్న నిరుద్యోగం,ఉద్యోగ నియామకాలలో అవకతవకల వంటి అంశాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇక్కడ బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలు ఎందుకు ధర్నా చేస్తున్నాయో విద్యార్థి లోకానికి అర్థం కావడం లేదు.ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దమనకాండను దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ఖండించాయి.బి ఆర్ ఎస్ పార్టీ తక్షణమే ఎందుకు స్పందించలేదు. ఇప్పుడు ప్రధాన మంత్రి మోదీ చర్చలు అంటున్నారు కాబట్టే బి ఆర్ ఎస్ పార్టీ మాట్లాడుతోంది.బి ఆర్ ఎస్ పార్టీ కపట నాటకాలను ప్రజలు, విద్యార్థులు గమనిస్తున్నారు. రేపటి భవిష్యత్తులో బిజెపి,బి ఆర్ ఎస్ పార్టీలు రాష్ట్రంలో,దేశంలో గల్లంతు అవడం ఖాయమని అన్నారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అయూబ్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ పాలకుర్తి సారంగపాణి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,దేవాలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,వరంగల్ జిల్లా ఉప అధ్యక్షుడు ఎద్దు సత్యం, ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు మన్నే బాబు రావు,పి ఏ సి ఎస్ చైర్మన్ కౌడగని రాజేష్ కన్నా, జిల్లా నాయకులు సింగ్ లాల్,సిదిరాల కుమారస్వామి,ఎం డి అఫ్సర్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు మరియు మార్కెట్ డైరెక్టర్లు బెజ్జం పాపారావు, కర్ర మాలతి రెడ్డి, ఖీమా నాయక్, సర్పంచులు చిటూరి రాజు,దుబ్బ అంజయ్య, దశరథం, కట్రియాల ఉప సర్పంచ్ నాంపెల్లి రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షుడు కుల్ల యాకంతం,మహిళా బ్లాక్ అధ్యక్షురాలు తీగల సునీత గౌడ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి,నియోజక వర్గ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్, ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు దామెర ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ విభాగం మాజీ జిల్లా అధ్యక్షుడు తుల్ల రవి,సమ్మెట సుధీర్,ఎం డి అన్వర్,కొండేటి బాలకృష్ణ,ఎం డి అక్బర్,బండారి సతీష్ గౌడ్, శ్రీపాది సతీశ్,కొండేటి మహేందర్,కొండేటి సాంబయ్య, కొండేటి మధుకర్,లింగం రజిత రెడ్డి, దుబ్బాక శివ,సింధం లక్ష్మీనారాయణ ,మరుపట్ల సాయికుమార్,పులి శ్రీనివాస్,ఎం డి సోహెల్,ఎర్ర శ్రీకాంత్,తాళ్లపెల్లి యాదగిరి గౌడ్,మెరుగు రాజాలు, మెరుగు రమేశ్,సమ్మెట రాంబాబు, పాక సుజాత,విలాసారావు వెంకట్, ఒగ్గు మాధవీ,గడ్డం సమ్మయ్య, మైదం బుచ్చి మల్లు,మల్లెపాక సమ్మయ్య, ఎద్దు రాజేంద్ర ప్రసాద్, దుప్పెల్లి ఏలీయా,పాలకుర్తి శ్రీకాంత్, ఎర్రగోల్ల జగన్,అరెల్లి ప్రభాకర్,కర్ర శ్రీనివాస్ రెడ్డి,బిర్రు సుధాకర్,గోలి సుధాకర్,బిర్రు సురేందర్,ఎం డి మసూద్,ఐత యాకంతం,ఐత సుధాకర్,నంది పాక భాస్కర్,దుబ్బ యాకయ్య,దుబ్బ ఎల్లయ్య, చినపెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# సినిమా న్యూస్

## సోనీతో భారీ డీల్

భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతున్న చిత్రాల్లో 'రామాయణ' ఒకటి. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి పాత్రలో నటిస్తుండగా, సాయి పల్లవి సీత పాత్రలో కనిపించనుంది. కన్నడ స్టార్ యశ్ రావణాసురుడి పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా రూపొందిస్తున్నారు. మొదటి భాగాన్ని ఈ ఏడాది దీపావళి సందర్భంగా, రెండో భాగాన్ని వచ్చే ఏడాది దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. తాజాగా ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం మరో కీలక మైలురాయిని చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రముఖ హాలీవుడ్ స్టూడియో సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో భాగస్వామ్యం కుదిరినట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా అధికారికంగా ప్రకటించారు.

ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో నమిత్ మల్హోత్రా మాట్లాడుతూ, 'రామాయణ'ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలన్న తన కల ఇప్పుడు నిజమవుతోందని తెలిపారు. ఈ భాగస్వామ్యంతో సినిమా ట్రైలర్‌ను కూడా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకంగా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. భారతీయ సినిమా చరిత్రలో ఇది గర్వించదగ్గ ఘట్టమని పేర్కొన్న ఆయన, ఈ చిత్రం ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, గొప్ప ఇతిహాసాన్ని ప్రపంచ ప్రేక్షకులకు మరింత చేరువ చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ ప్రయాణానికి మద్దతు తెలిపిన అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, దేశ యువతే భారత భవిష్యత్తని, మన సంస్కృతి, వారసత్వాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.



ॐ

Today is a very special moment for our "Ramayana". My dream of taking Ramayana to the world is now a reality with our partnership with **Sony Pictures Entertainment.**

In light of the above we will be launching our trailer now globally at a later date.

In over 100+ years of Indian cinema this will become a moment of great pride where Ramayana will be shown to the entire world like any major global Hollywood film.

This is special as it opens the door for people of the world to discover the richness of our culture and our stories with renewed pride and enthusiasm.

I thank all the fans and the believers of Ramayana to help make this happen. The youth of our country are our future, let's all do the best we can to protect our future.

Jai Hind

Namit Malhotra

## క్రేజీ బజ్

కోలీవుడ్ నటుడు ధనుష్ ప్రస్తుతం 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఓమ్ – ఛాప్టర్ 1: ఉదిరమ్' చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమాను ఈ ఏడాది అక్టోబర్ 16న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేస్తోంది. ఇదిలా ఉండగా, ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

ప్రస్తుతం వినిపిస్తున్న వార్తల ప్రకారం, జూలై 28న ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయాలని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా మరికొద్ది రోజుల్లో వెలువడే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల, నసీరుద్దీన్ షా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, ఆర్‌టేక్ స్టూడియోస్, వండర్‌బార్ ఫిల్మ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.




## టీజర్ ఎక్కడ?

ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అలరిస్తున్న తమిళ స్టార్ హీరో సూర్య.. ఇప్పుడు 'సూర్య 47'తో బిజీగా ఉన్నాడు. 'ఆవేశం' ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో నజ్రియ, ప్రేమలు ఫేమ్ నస్లీన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సూర్య, జ్యోతిక కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇదిలా ఉంటే.. సూర్య బర్త్‌డే స్పెషల్‌గా ఈ సినిమా నుంచి టైటిల్, టీజర్‌ను రిలీజ్ చేయబోతున్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే.. తాజాగా ఆయన బర్త్‌డే కావడంతో ఓన్లీ ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసి చేతులు దులిపేసుకున్నారు మేకర్స్. ఈ మేరకు 'అద్భుత శక్తికి.. ఆ ఒక్కడికి పుట్టినరోజు శుభాకాంక్షలు' అంటూ రిలీజ్ చేసిన పోస్టర్‌లో సూర్య హ్యాండ్ మాత్రమే కనిపిస్తుండగా.. రక్తంతో తడిచిన చేతిలో లాలీపప్‌ను హైలెట్‌గా చూపించారు. ఇక పోస్టర్ వైరల్ అవుతుండగా.. టైటిల్, టీజర్ వస్తుంది అనుకుంటే పోస్టర్‌తో సరిపెట్టారా అంటూ నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు ఫ్యాన్స్.




## సెన్సార్ క్లియర్ రిలీజ్ రెడీ

జయకృష్ణ ఘట్టమనేని తాజాగా 'శ్రీనివాస మంగాపురం' చిత్రంలో ప్రధాన పాత్రలో నటించారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడైన జయకృష్ణ ఈ సినిమాతోనే హీరోగా వెండితెరకు పరిచయం కాబోతున్నారు. ఇందులో రాషా తడాని కథానాయికగా నటించగా, అజయ్ భూపతి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం జూలై 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'U/A' సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటిస్తూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ఇప్పటివరకు విడుదలైన టీజర్, ట్రైలర్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి మోస్తరు స్పందననే దక్కించుకున్నాయి. అయితే విడుదల అనంతరం ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని సాధిస్తుందో చూడాలి. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ప్రతినాయకుడి పాత్రలో కనిపించనుండగా, జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతాన్ని అందించారు. ఈ చిత్రాన్ని పి. ఉదయ్ కిరణ్, జెమిని కిరణ్ నిర్మించగా, సి. అశ్వినీ దత్ సమర్పిస్తున్నారు.







## 'ఫౌజీ' గ్లింప్స్ రెడీ

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం 'ఫౌజీ' చిత్రంలో నటిస్తున్నారు. ఇందులో యంగ్ హీరోయిన్ ఇమాన్వి కథానాయికగా నటిస్తుండగా, హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. కొద్ది రోజుల క్రితమే ఈ చిత్రాన్ని డిసెంబర్ 3న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటిస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆ పోస్టర్‌లో ప్రభాస్ ఊరమాస్ లుక్‌లో కనిపించడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా తారాస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి రెండు పోస్టర్లు మినహా ఎలాంటి అప్‌డేట్స్‌ను మేకర్స్ విడుదల చేయలేదు.

దీంతో ఈ చిత్రం నుంచి గ్లింప్స్ లేదా టీజర్ ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, ఆగస్టు 15న 'ఫౌజీ' గ్లింప్స్‌ను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా మరికొద్ది రోజుల్లో వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ గ్లింప్స్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అది ప్రేక్షకులను ఆకట్టుకుంటే సినిమాపై హైప్ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కట్ సీన్లపై కన్నీళ్లు

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నటించిన లేటెస్ట్ మూవీ జన నాయగన్. జులై 23వ తేదీన రిలీజ్ అయిన ఈ సినిమా థియేటర్లలో దూసుకు వెళ్తోంది. అయితే ఈ సినిమాలో తన సీన్లు కట్ చేయడంపై తమిళ నటి ఆనంది అజయ్ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ మూవీలో తనను తాను చూసుకునేందుకు ఏడాదిగా ఎదురుచూస్తున్నానని.. కానీ స్క్రీన్ పై తన సీన్లు లేకపోవడంతో గుండె బద్దలైనట్లు ఎమోషనల్ అయ్యారు. విజయ్ చివరి సినిమా కావడంతో ఆయనతో నటించే అవకాశం మళ్ళీ తనకు రాదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆమె వీడియో వైరల్ గా మారింది. ఇది చూసిన సినిమా ప్రియులు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.



పూజా హెగ్డే సీన్లు కూడా కట్ ?

విజయ్ చివరి సినిమా జన నాయగన్ లో హీరోయిన్ పూజా హెగ్డే సీన్స్ కూడా కట్ చేసినట్లు టాక్ నడుస్తోంది. ముందుగా పూజాకు సంబంధించిన సీన్లు బాగానే ఉండేవట. కానీ హీరో విజయ్ ని బాగా చూపించే, క్రమంలో పూజా పాత్రను కూడా తగ్గించారని అంటున్నారు.